ప్రథమ జన్మదిన సంచిక

విశ్వంభర
ప్రచురణ

# ఆశ

అభినవ మాస పత్రిక

ఫిబ్రవరి 2012

రూ. 15/-



మహా శివరాత్రి
శుభాకాంక్షలు

సాంఘిక కొత్త సీరియల్ ప్రారంభం

*The Latest Entertainment Telugu Monthly*

# ఆశ

## అభినవ మాసపత్రిక

సంపుటి 2 సంచిక 13 ఫిబ్రవరి 2012



పబ్లిషర్
యస్. వెంకటేశులు



ఎడిటర్
కె. వేణుగోపాల్











ముఖ చిత్రం - కాజల్

### సీరియల్స్



| | | |
|---|---|---|
| రామాయణం | నాయుని కృష్ణమూర్తి | 08 |
| బొమ్మల కొలువు | గోపిని కరుణాకర్ | 20 |
| సౌతాంత్రిక | కృష్ణ కిషోర్ | 42 |



### కథలు



| | | |
|---|---|---|
| నళినీ ఆంటీ! | కోలపల్లి ఈశ్వర్ | 14 |
| నన్నేం.. చేయమంటారు.. | యన్.కె.నాగేశ్వర్‌రావు | 26 |
| రెడ్డెప్ప తీర్పు | సి.వేణు | 36 |
| తాను వెలిగించిన దీపాలు | మధురాంతకం రాజారాం | 50 |



### స్పెషల్ ఫీచర్స్



| | | |
|---|---|---|
| షిరిడీ సాయిబాబా | పద్మజ | 06 |
| యమలోకంలో-భూలోకం | విశ్వామిత్ర మహర్షి | 30 |
| సెక్స్& సైకాలజీ | డాక్టర్ వెంకట్ | 34 |
| భర్తృహరి | ఆముదాల మురళి | 40 |
| గులేబకావళి కథ | మునిప్రసాద్ | 47 |
| మాసఫలాలు | డా॥ సి.వి.బి.సుబ్రమణ్యం | 48 |
| రాజధాని నగరంలో.. | డా॥ ఆర్.అనంత పద్మనాభరావు | 61 |



### శీర్షికలు

ఆశ బాలలు, క్విజ్, పదకేళి, కవితలు, సినిమా - పాట, ప్రియా.. ఓ ప్రియా, జనవరి సినిమాలు, ఫిబ్రవరిలో జన్మించిన నటీనటులు, గుడి కథలు,

సంవత్సర చందా రూ.180/- ఎంఓ ద్వారా పంపండి

**లేఖలు, రచనలు,వ్యాపార ప్రకటనలకు చిరునామా**

ఆశ అభినవ మాసపత్రిక
#. 203, Second Floor, Plot No:61, Near: Nagarjuna School,
Rajeev Nagar,Yousufguda Post, Hyderabad-45, Ph: 040-23836111,
E-mail : aashatelugu@gmail.com
Website : www.aashatelugu.com

మార్కెటింగ్ - **ఆనంద్ ఏజన్సీ**
స్ట్రీట్ నెం.10, శివమెడికల్స్ పైన చిక్కడపల్లి, హైదరాబాద్.
సెల్ : 9848428516, 9848249695

Publisher **S.VENKATESULU,** on behalf of **VISWAMBHARRA PUBLICATIONS.**, H.no.4-1852 Durga nagar colony, Greamspet, Chittoor-517002, **APTEL/2011 Jan 10/ 12138**, Editor **K.VENUGOPAL.**Hyd Office :AASHA(monthly) H.No . 203, Plot No : 61, near : Nagarjuna high school, Rajeev Nagar, Yousufguda post, Hyderabad-45, Phone No : 040-23836111

# లేఖలు




### అందాల ఆశ ఆకర్షణీయంగా ఉంది

అందాల ఆశ మాసపత్రిక తమన్నా ముఖ చిత్రంతో ఆకర్షణీయంగా ఉంది. ఈ జనవరి నెల సంపాదకీయం "జీవితాన్ని సంతోషమయం చేసుకుందాం" అంటూ వేణుగోపాల్‌గారి సందేశం ఆచరణీయంగా ఉంది. కథలు, కవితలు సరికొత్తగా ఉన్నాయి.

**– ఎల్ ప్రపుల్ల చంద్ర, ధర్మవరం**

### ఆశ పత్రిక ధర రూ.15కు పెంచడం సమంజసం!

జనవరి నెలలో వై వి రాజారావుగారికి క్విజ్ గురించి మీరిచ్చిన సమాధానాలు చదివి ఆశ్చర్యపోయాం. చిన్న విషయాన్ని కూడా శ్రద్ధ గా పరిశీలించిన మీ "క్రమ శిక్షణ"కు మేము ఏకలవ్య శిష్యులం. మీ పత్రిక ద్వారా మేమెంతో నేర్చుకుంటున్నాము. ఒక సంవత్సరంగా ఎంతో శ్రమతో, మరెంతో శ్రద్ధతో మీరందిస్తున్న ఆశ పత్రికను మేం చదువుతున్నాం. పేపరు, ప్రింటింగ్ చార్జీల ధరలు పెరుగుతున్న ఈ రోజుల్లో మీరు రూ. 15కి పెంచడం ఎంతో సమంజసం!.

**– గుగ్గిలం శ్రీహరి, వేటపాలెం**

### ఆశ పత్రిక మమ్మల్ని ఎంతగానో అలరిస్తోంది

ఎన్నో మంచి కథలతో, శీర్షికలతో వెలువడుతున్న ఆశ పత్రిక మమ్మల్ని ఎంతగానో అలరిస్తుంది. సినిమా ఫజిల్ కూడా ఉంటే బాగుంటుంది. ఆశ క్విజ్ ఎలా రాసి పంపాలో తెలియజేయండి.

**– పంతం శ్రీనివాసరావు, గెద్దన్నపల్లి, తూర్పు గోదావరి**

### వసూల్ రాజా, దేవరెడ్డు గంగిరెడ్డు కథలు బాగున్నాయి!

తమన్నా ముఖ చిత్రంతో వెలువడిన ఆశ మంచి కథలు, శీర్షిక లు, కార్టూన్లు, కవితలతో మమ్మల్నిఎంతగానో ఆనందింప చేసింది.

**– మోతి మోహనరంగ, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్**

### ఆశ మాస పత్రిక వారపత్రికగా ఎప్పుడూ వస్తుంది

ఈ మాసం ఆశ పత్రికలో 'రైకెనక ఏముంది' పరదాకథ, 'వసూల్‌రాజా' సరదా కథ, ఆముదాల మురళి గారి 'వైరాగ్య శతకం', బెల్లంకొండ నాగేశ్వర్ గారి 'కమలాకర కామేశ్వరరావు' వ్యాసం, 'జీవితాన్ని సంతోషమయం చేసుకుందాం' సంపాదకీయం అన్నీ చక్కగా ఉన్నాయి.

**– అన్నదాత దయాకరరావు, నెల్లూరు**

### ఆశ పత్రికకు ప్రథమ జన్మదిన శుభాకాంక్షలు

పాఠక హృదయాలను అలరిస్తూ ఏడాది క్రితం చిగురించిన ఆశ ప్రథమ జన్మదినాన్ని జరుపుకుంటోంది. మంచి కథలు, గేయాలు, కొత్త కొత్త శీర్షికలతో పాఠకుల మనసుల్లో ఒదిగి పెరిగి పెద్దదై తెలుగు వారి ఆశలు విరబూయాలని, మున్ముందు మరింత కొత్త పోకడలతో ఆశ వెలుగొందాలని కోరుకుంటూ జన్మదిన శు భాకాంక్షలు అందిస్తూ మీ **బచ్చు సత్యనారాయణ, కొత్త గూడెం**

**– బెల్లంకొండ సత్యనారాయణ, చెన్నై**

### రూ.15కు ధర పెంచారు పర్వాలేదు

మా అభిమాన ఆశ పత్రిక సంక్రాంతి శుభాకాంక్షలతో మమ్మల్ని ఎంతగానో అలరించింది. ధర పెంచారు పర్వాలేదు. కాగితం నాణ్యతను కూడా పెంచండి.

**– మహ్మద్ మదీన, ఖమ్మం**

### ప్రియా.. ప్రియా! శీర్షిక ఒక కొత్త ప్రయోగం

ప్రియా.. ప్రియా! శీర్షిక ద్వారా కొత్త ఒరవడికి నాంది పలికారు. క్విజ్ ప్రశ్నలకు నేరుగా జవాబు రాసే విదంగా గీత ఇవ్వండి.

**– భాగ్యశ్రీ రాజేష్. నిర్మల్**

### నాయుని కృష్ణమూర్తిగారి రామాయణం అద్భుతం

రామాయణాన్ని ఎన్ని సార్లు చదివినా తనివి తీరనిది. నాయుని కృష్ణమూర్తి గారి శైలి చాలా బాగుంది. సాహిత్య ప్రకాశ్‌రాజు గారి వసూల్ రాజా సరదాగా ఉంది. సంపాదకుల సంపాదకియంతో, తమన్నా ముఖ చిత్రంతో ఈ నెల ఆశ ఆసాంతం హాయిగా చదివింపచేసింది. అభినందనలు.

**– బిక్కనూరి రాజేశ్వర్, పొన్కల్**

### సింగమనేని నారాయణ గారి 'నిన్నటి కథ' శీర్షిక బాగుంది

నిన్నటి కథ శీర్షిక వర్ధమాన రచయితలకు మార్గదర్శకంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఆశ క్విజ్ ద్వారా అందరినీ చదివిస్తున్న మీ ఆలోచన బాగుంది. ఎన్నో మంచి కథలను అందిస్తున్న ఆశకు అభినందనలు.

**– సజ్జా వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా**

### అన్ని శీర్షికలు అలాగే ఉంచండి

ఆశ పత్రికలోని శీర్షికలన్నీ మాకు ఎంతగానో నచ్చాయి. వాటిని తీసివేయకండి. తమన్నా ముఖ చిత్రం అందంగా ఉంది. ఆశ పత్రికకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు.

**– వాస్తు రామచంద్ర, నెల్లూరు**

### సాహితీ మిత్రులు వేణుగోపాల్‌గారికి ఆశిస్సులు

జనవరి ఆశ చేరింది. పూర్తిగా చదివాను. వివిధ అభిరుచులున్న పాఠకులందరికీ కావలసిన అన్ని శీర్షికలతో ఆశ పత్రిక అందంగా, ఆకర్షణీయంగా అందిస్తున్నారు. వినోదంతో పాటు, విజ్ఞానాన్ని కూడా అందిస్తున్న మీ కృషి అభినందనీయం

**– కె.రామకృష్ణ,**
**చిత్తూరు జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి**

# మనిషన్నాక కాస్తో కూస్తో.... ఉండద్దూ!

సిటీ బస్సుల్లో ఎక్కినప్పుడు కొన్ని సమస్యలు ఎదురవుతుంటాయి. డబ్బులు, సెల్‌ఫోన్లు, పోగొట్టుకోవడం లాంటివి సహజంగా జరుగుతూ ఉంటాయి. కేవలం రద్దీగా ఉండే బస్సుల్లో ఇలాంటి దొంగతనాలు తరచుగా జరుగుతుంటాయి. ఈ దొంగలందరూ ట్రైనింగ్ తీసుకొని మరి దొంగతనాలు చేస్తారని కొందరు చెబుతుంటారు.

బూట్లు వేసుకున్న వారు చెప్పులు వేసుకున్న వారి పాదాలు తొక్కేస్తుంటారు. చెప్పులు వేసుకున్నవారు చెప్పులు వేసుకోని వారి పాదాలు తొక్కేస్తుంటారు. చిన్న పిల్లల్ని, ముసలివాళ్లని, అనారోగ్యంతో బాధపడేవారిని కూడా నలిపేస్తుంటారు.

అలాగే కొన్ని ప్రాంతాల్లో షేర్ ఆటోలు తిరుగుతుంటాయి. డ్రైవర్ ప్రక్కన అటొక్కరిని ఇటొక్కరిని, వెనకాల ఒక నలుగురిని ఎక్కించుకుని సర్కస్ బండిలా తీసుకెళ్తుంటాడు. ఆటో స్టార్టయిన వెంటనే టేప్ రికార్డర్ ఆన్ చేస్తుంటాడు. ఆ శబ్దాలకి చెవులు చిల్లులు పడిపోతుంటాయి. ఆ టైమ్‌లో అర్జెంట్ సెల్ ఫోన్ కాల్స్ వస్తే మాట్లాడలేం.

ఇంకొంత మంది పబ్లిక్ ప్లేసుల్లో సెల్‌ఫోన్‌లో గట్టిగట్టిగా మాట్లాడుతుంటారు. విచిత్రంగా చెవి దగ్గర నుండి నోటి దగ్గరికి, నోటి దగ్గర నుండి చెవిదగ్గరికి మార్చి మార్చి అరచి మాట్లాడేస్తుంటారు. చుట్టూ ప్రక్కలున్న జనాలని పట్టించుకోరు.

ఒకడు సిగరెట్ తాగి ఆ పొగను అందరి మీదకి వదులుతాడు. ఇంకొకడు పానపరాగ్‌లు, బీడలు నమిలి ఉమ్మేస్తుంటాడు.

ఇలాంటి సమస్యలు ఎదురైనపుడు మనం ఆ సమస్యలకి కారకులైన వారికి వివరిస్తే వినరు. పైగా "మీ లాంటోళ్ళు కార్లలో వెళ్లాలి. పదిమందితో కలిసి ప్రయాణం చెయ్యాలంటే ఇలాగే ఉంటుంది" అని సమర్థించుకుంటారు. అలాగే గట్టిగా వాదిస్తూ అవసరమైతే మనమీద దాడి చేయడానికి కూడా వెనుకాడరు.

అన్ని మతాల దేవాలయాల్లోను, ఆయా పర్వదినాల్లో పూజలు, ప్రార్థనలు, భజనలు ధార్మిక ఉపన్యాసాలు వివబడుతుంటాయి. అది సహజం. అభినందనీయం కూడా. అన్ని కులాల మతాల జనులుండే సామాన్య గ్రామాల్లో, నగరాల్లో, కాలనీల్లో మైకులు పెట్టి మరీ ప్రార్థనలు, ఉపన్యాసాలు, భజనలు చేస్తుంటారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఇలాంటి తతంగాలు జరుగుతూనే ఉంటాయి. ఒక్కసారి ఊరేగింపులు కూడా చేస్తూనే ఉంటారు.

ఆ అరుపులకి, శబ్దాలకి చదువుకునే పిల్లలకి, నిద్రపోయే వృద్ధులకి, అనారోగ్యంతో బాధపడేవారికి ఎంత ఇబ్బంది ఉంటుందో ఒక్కసారి కూడా ఆలోచించరు. ఏదేవుడైన, ఏదేవతైనా, ఇలాంటి అరుపుల్ని కోరుకుంటారా? భక్తి పేరుతో, మతంపేరుతో జరుగుతున్న ఈ నాగరికత గురించి ఒక్కసారి ఆలోచించండి. తమ ఆనందంకోసం తమ నమ్మకం కోసం ఎదుటి వారిని ఇబ్బంది పెట్టొచ్చని ఏమత ప్రవక్త చెప్పాడు? ఏ మతగ్రంధం ఘోషిస్తోంది?

భగవంతున్ని నిశ్చబ్దంగా ప్రార్థన చేసుకోలేమా? మైకులు లేకుండా భజనలు చేసుకోలేమా? నలుగురి కోసం నాలుగు గోడలు మధ్య జరిగే ఉపన్యాసాలు నగరమంతా అందరికి(అవసరం లేని వారికి కూడా) వినిపించాలా?

మనం పరుల కోసం పాటు పడకుంటే పోనీ, మనతోటి మనుష్యులకి ఇబ్బందులు కల్పించకుండా బ్రతలేమా?. అందులోను నాగరికత తెలిసిన ఇంత అత్యాధునికుడిగా ఎదుగుతూ కూడా, ఇంకా ఇలా మూర్ఖత్వపు పనులు చేయడం ఎంత వరకు సమంజసం? పశువులా స్వార్థంగా "నా యిష్టం నేనలాగే ప్రవర్తిస్తాను" అంటే ఓ పెద్ద నమస్కారం పెట్టి ఊరుకుంటాం!. అంతకు మించి మనమేం చేయగలం?




అందుకే మనం బ్రతకాలి. మన చుట్టు వున్న వారు బ్రతకాలి. మనం చేసే పనులను అందరు హర్షించాలి. తెలిసో తెలియకో మనం చేసే పనుల వలన ఎదుటి వారు ఇబ్బంది పడుతున్నారని తెలిస్తే కనీసం అప్పుడైనా మారాలి కదా! అందుకే ఈ ప్రయత్నం!! మంచిగా బ్రతుకుదాం. పరేంకిత జ్ఞానంతో బ్రతుకుదాం. అందరినీ బ్రతకనిద్దాం.

(కె.వేణుగోపాల్)

venukgopal67@gmail.com

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1069**

* * *

**Read other issues of Aasha Magazine@**

**http://kinige.com/kbrowse.php?via=author&id=275**